# చిక్కుపడిన దారాలు

ఆర్వియార్



వేళ్లు చురుక్కుమన్నాయి శంకరానికి. 'ఛ ఛ. వెధవాలోచనల్లో రెండు దమ్ములు వేస్ట్ చేసాను' అని బాధపడి ఆఖరి దమ్ము పీల్చాడు కిటికీలోకి విసిరిన సిగరెట్టుపీక ఊచలకి తగిలి మళ్ళీ గదిలోనే పడింది అబ్బబ్బ ఈ సిగరెట్టుకూడా నా మాటంటే లక్ష్యం లేదని విసుక్కుంటూ లేచాడు. గదంతా కాగితాలే బట్టలూ చిందరవందరగా లేకపోతే దాన్ని అల్లా వదిలేసేవాడే దాన్ని అవతల పారేసి మళ్ళీకుర్చీలో కూలబడ్డాడు

శంకరానికి ఒకటే ఆలోచన డబ్బు ఎల్లా వస్తుంది?" అని శంకరానికి దాని అవసరం రోజురోజుకీ ఎక్కువౌతోంది. మరేం దుర్మార్గపు పనులక్కాదు. లక్షణంగా తిండానికి. పెళ్ళానికి పిల్లకి బ్రతుకు సుఖంగా ఉండటానికి కాని డబ్బు వచ్చే మార్గమేం కనిపించటంలేదు చదువుకునే రోజుల్లో డబ్బు ఎలా వచ్చేది తెలియదు తండ్రి దగ్గర్నుంచి వస్తుండని తప్ప. ఇప్పుడు ఉద్యోగం చేసుకుంటూ అంతో యింతో సంపాయిస్తో వాడు వందతే రెండొందలు తే అని తండ్రి నడిగితే అసహ్యంగా వుంటుంది అయినా అలా యివ్వడానికి ఆయన దగ్గర ఏముందని? తనడక్కూడదనీకాదు ఆయనివ్వకూడదనీ కాదు. తనకా యీ వచ్చే రెండొందల పాతికా చాలదు వచ్చే మార్గాలా తెలియటం లేదు ఏం చెయ్యాలి అనే పెద్ద ఆలోచన. ఆ మధ్యన (రెండేళ్లైంది కామోసు) బోనసు నాలుగు వందలొస్తే పెళ్లానికి చెప్పకుండా ఓ స్నేహితుడి చీరలవ్యాపారంలో మదుపు పెట్టాడు. అదేదో పెరిగి పెద్దదై ఉద్ధరిస్తుందని. ఆ దౌర్భాగ్యుడు సరిగ్గా చేసుకోలేక తగలేసి కొంతిచ్చి కొంతివ్వకా గొడవై అందరికీ తెలిసింది ఏదైనా వ్యాపారం చేస్తే పకడ్బందీగా చెయ్యాలి. అల్లా ఉప్పాగా చేస్తే ఇల్లాగే ఏడుస్తాయి. ఏదో చేతులు కాలినా అనుభవం మంచిదే వచ్చింది. ఈ సారి మంచి వ్యాపారం ఏదైనా చూడాలి దిక్కుమాలిన గొడవ. మొదలెట్టాలంటేనే వేలు కావాలి ఎక్కణ్ణుంచి వస్తాయి? వేలు వుంటేనేగాని వేలు రావు. తనదగ్గర వందకూడా వుండవు. అసలు తన పిచ్చిగాని వేలుంటే మళ్ళీ వేలురావటండేనికి వున్నదాంతోనే హాయిగా బ్రతకొచ్చుగా? హాయిగా బ్రతకాలంటేనే డబ్బుకావాలి. డబ్బురావడానికూడా డబ్బుకావాలి. ఎలా?

ఏమండీ అన్నంగిన్నె దిల్లుపడింది మూతేయించండీ అంటే విన్నాడుకాదు. ఎసరంతా పొయ్యిలోపడి ఛస్తున్నాను. కన్నుమూసింది' వంటింట్లోంచి కేకేసింది భార్య. ఆ తగరం ఏదో తెచ్చాగా కొత్త అంటించు ఎర్రగా అన్నాడు శంకరం 'నా మొహంలా వుంది ఇప్పటికి లక్షసార్లయింది అసలు మట్టిలేసి వేరే వేయించాలి, ఇంకోగిన్నెకొంటే బావుండును. డబ్బు ఎలా వస్తుందీ అనే ధ్యాసతప్ప వచ్చిందాంతో ఎలా బతకాలి అనే తెలివిలేదు నా ఖర్మ" విసుక్కుంది సతీఅనసూయ.

'ఆఘోరించాం చాల్లే ముష్టి రెండొందలతో గాడిదలుకూడా బతకలేవు. వచ్చిందాంతో ఎలా బతకాలీ అనే శాస్త్రం తయారుచేసిందీవిడ. కాఫీ మానెయ్యాలి సిగరెట్టు మానెయ్యాలి పేపర్లుమానేయ్యాలి, టిఫిన్లుమానెయ్యాలి సినిమాలు మానెయ్యాలి ఆఖరికి తిండికూడా మానెయ్యాలి. గుడ్డలు కట్టుకోకూడదు అంతకన్నా ఈ బ్రతుకు ఎందుకు బతకాలి?' సమాధానం చెప్పు అన్నట్టు వంటింటి గుమ్మందగ్గర కెళ్ళాడు శంకరం. అతనికి పెళ్ళాంమీద పల్లమాలిన అభిమానం. అసలావిడ వల్లే అతను చాలా నిశ్చింతగా వుండగలుగుతున్నాడు ఆవిడలేకపోతే తనకి ఎన్ని బాధలో.

...వుంపండీ. లేనప్పుడు సర్దుకోవాలి మరి. నాకివన్నీ కావాలి లేకపోతే బ్రతకలేను' అంటే ఎక్కడినుంచి వస్తాయి? ఎవడిస్తాడు? ఎవడ్ని సాధిస్తాను ఇంకానయం మీకు రెండొందలేనా వస్తున్నాయి ఆ యార్యనారాయణ గారికి నూటపాతికే. ఆయనా ఆపిల్లలూ, ఆవిడ రామ రామ ఎన్ని బాధలు పడుతున్నారో ఆ పరమేశ్వరుడికే తెలుసు' పొయ్యి వూదుతూ అంది అనసూయ. తడికట్టెల పొగకి ఉక్కిరిబిక్కిరై కళ్ళల్లో నీళ్ళుతుడుచుకుంటూ కత్తిపీట ముందేసుకున్న అనసూయని చూస్తే జాలేసింది శంకరానికి పాపం ఎంతపని చేస్తోందో. కట్టెలు లాభం లేదు కొనుక్కోవాలి.' అనుకొన్నాడు. అదే పైకన్నాడు.

చాల్లెండి ఒకాయి మూడ్కి గతిలేదు కాని పెరుక్కి చీటీ పంపాడు బొగ్గుల కుంపటి కొనండీ అని నాల్రోజులనించి మొత్తుకుంటూవుంటే దిక్కులేదు పొయ్యి పూడుస్తు... ఈ కరెంటుకోతలో అదో ఖర్చు

'కరెక్టు అందుకే డబ్బుకావాలే డబ్బు అంటాను తెలిసిందా? మనకే ఓ నాలుగు లక్షల ఆస్తి ఉంటే నువ్విలా అవస్థపడేదానివా నేనిలా ఉండేవాణ్ణా ఏమిటో అదృష్టం రావాలి పాయింటు తనకే వచ్చినట్టన్నాడు శంకరం.

'అదికాదండీ అదృష్టం కోసం పడిగాపులు పడతామా? మీరు డబ్బు రావడంకోసం చేసేఖర్చు తీసేస్తే మనం బాగానే బతకచ్చు" అతను చేసిన వ్యాపారాన్ని దెప్పింది అనసూయ

"అదుగో ఆమాటే అనొద్దన్నాను. నేనేం తగలేశాను. వెధవది నాలుగువందలు. అందులో రెండువందలు యివ్వనే యిచ్చాడు మిగతాది రేపో మాపో యిస్తాడు. మాటి మాటికి నువ్వు తగలేశావు. నువ్వు తగలేశావు అని దెప్పితేనే నాకు మండుతుంది" శంకరానికి నిజంగానే కోపం వచ్చింది. అనసూయ కీసారి నిజంగానే నవ్వు వచ్చింది. అతని కోపం అనసూయ నవ్వితే మాయమైపోతుంది. అనసూయేనా అతన్ని కష్ట పెట్టాలనే ఉద్దేశంతో అనదు. అతను అర్గ్యుమెంట్సుకట్టెయ్యడానికి అంటుంది ఆయినాఆమెకు తెలియకా కాదు, రెండొందలతో బ్రతకడం ఎంత కష్టమౌతోందో అన్నిటికీ ధరలు పెరిగిపోయాయి. ఎంత తగ్గించి వాడినా, ఏం వాడకపోయినా చాలడంలేదు. ఏం చెయ్యాల్సిందీ తోచదు అంత తెలివైనది కాబట్టే అంతమాత్రంగానే ఆ సంసారం యీడ్చుకొస్తోంది.

శంకరం సిగరెట్టు ముట్టించి కూర్చున్నాడు. ఆ పొగల్లో రూపాయలు పువ్వులు అలా అలా వికసించి, కాయలై, పళ్లై రాలిపోయి ఎండిపోతున్నాయి. ఎంత ఏరుకుందామన్నా దొరకటంలేదు. అతని నరాలన్నీ బిగుసుకుపోతున్నాయి. తనకి దక్కవు ఎవడో ఏరుకుపోతున్నాడు. పంచీల్లోకి ఎక్కిస్తున్నాడు. లారీలమీద వేసుకుపోతున్నాడు. పోలీసులు కాపలా ఉన్నారు. కానీ వాణ్ణేం చెయ్యటంలేదు. తనకి దక్కనియ్యటంలేదు తను బ్రతకలేదు. తనకిరావు రూపాయలు. తనెప్పటికీ ఇంతే-అయ్యో అయ్యయ్యో సిగరెట్టు చురుక్కుమంది 'అబ్బా! అని వేలు నోట్లో పెట్టుకున్నాడు, జారిపోయిన సిగరెట్టు దొర్లి గోడవారకి పోయింది.

"అయ్యయ్యో కాలినట్టుంది. వెధవ సిగరెట్టు మానమంటే మానరు, వయ్యారంగా కాలుస్తారు చేతులు, కాళ్ళు కాలడానికి." విసుగ్గా గోడవార సిగరెట్టుపీక అవతల పారేసి అతని వేళ్ళు నిమిరింది అనసూయ.

"అమ్మ ఏవన్నాపెట్టవే" అంటూ వచ్చింది ముద్దుల కూతురు

'వచ్చావా తల్లీ ? నువ్వు రాలేదనే చూస్తున్నాను. బొటుబెల్లా గాడిదగుడ్డు బెల్లాను. ప్రాణాలు తీసేస్తున్నారు." కసురుకుంది అనసూయ. పిల్లరోజూ స్కూల్‌నుంచి ఇంటర్వెల్‌లో ఇంటికివచ్చి అదీ ఇదీ పెట్టమని వేధిస్తుంది అనసూయకి పనిబెమ్మ

'దాన్ని కోప్పడతావేమిటే ! ఇలా రామ్మా సరూ' బుజ్జగిస్తూ దగ్గరకి తీసుకున్నాడు శంకరం.

"ఊ ఇంద ఈవేళేంచెయ్యలేదు ఈ పంచదార తిను" అని కాస్త పంచదార పెట్టింది.

'నాకొద్దు, వెధవపంచదార. కాస్త కందిపప్పు పెట్టు" సరళ పెంకిది

"వద్దేతల్లీ కడుపునెప్పి అదీవస్తే నీ ఏడుపు నే చూళ్లేను" బ్రతిమాలిందితల్లి.

పోనీ కొంచెం పెట్టవే పిచ్చిపిల్లకి సిఫార్సు చేసాడు శంకరం. తండ్రిదగ్గర ఆ పిల్ల ఎన్ని షోకులేనా పోతుంది. తండ్రివళ్ళో కూచుని నెమ్మదిగా మొదలెట్టింది కూతురు తన పుస్తకం పోయిందని అనసూయకి పట్టలేని కోపంవచ్చింది- భడవా ! పదిరోజులు కాలేదు పుస్తకంకొని. చదివేదేమో వెధవరెండోకలాసు, పుస్తకాలు పలకలు ఇలా తగలేస్తే ఎవడుతెస్తాడే నీ తాత" అంటూ తండ్రిఒళ్లోనుంచి లాగి రెండు అంటించింది.

'చంటిదాన్ని కొడతావేంటే నీ కేమన్నా మతిపోయిందా?" భార్యని కోప్పడుతూ వాకిట్లోకి వచ్చాడు శంకరం పిల్లదాన్ని తీసుకొని.

'మా అమ్మకదూ ఏడవకమ్మా. పోతేపోయిందిలే వెధవపుస్తకం. ఏడవకు మళ్ళీకొనుక్కుందాంలే జాగ్రత్తగా ఉండాలమ్మా. పోన్లే ఏడవకు అమ్మని నేకోప్పడ్తాలే బళ్లోకెళ్లమ్మా వెళ్ళు" అని సముదాయించి పిల్లని పంపించాడు శంకరం

'నిన్నగాకమొన్న ఎలక, అటుమొన్న పెన్సిలు, ఇవాళ పుస్తకం, రేపు ఇంకొకటి రోజూయిలా అయితే ఎక్కణ్ణుంచి వస్తాయి." సణుక్కుంటూనే ఉంది అనసూయ.

"చాల్లేవే నిర్వాకం. వెధవపుస్తకంకోసమూపలకోసమూ పిల్లదాన్ని చితకబాతావా? మనరోజులు

---

"నా మాటకు అభ్యంతరం చెప్పకుండా ఎవరు బుద్ధిగావుంటారో వాళ్ళకి ప్రతివారం ఒక బహుమతి యిస్తుంటాను" అన్నది తల్లి.

"ఆ బహుమతులు మాకేం రావు అన్నీ నాన్నగారికే పోతాయి" అని సణిగింది కూతురు.

---

బావుండాలిగాని. ఇలాంటిపుస్తకాలు రోజుకి పది కొంటాను. శంకరం ఒట్టిఆశావా అనిచెప్పడానికి వీల్లేదు. అంతకంటే పెద్దపదంలేక పోవడంవల్ల సరిపెట్టుకోవాలితప్ప.'

"అబ్బో, సంబరం, చాల్లెండి ఇవాళ సెలవు పెడతారా ?" తెంచేటట్లుమాట్లాడింది అనసూయ.

"అంతకోఎమైతే ఎలాగే" అని బతిమాలు కుంటూ భోజనానికి లేచాడు శంకరం.

ఆఫీసులో సూఇంతే చాలాసేపు ఆలోచనతో గడుపుతాడు ఇప్పటికి మూణ్ణాలుగుసార్లు మేనేజరు దృష్టిలోపడ్డాడు మెమోలు షోకాజునోటీసులు కూడావచ్చాయి అదృష్టవశాత్తూబ్రతికి బయట పడ్డాడు అయిదేళ్ళయి ఉద్యోగం ఖాయంకాక పోయినా ప్రతినెలాడబ్బులు. లాటరీలు ఇత్యాది అదృశ్య అదృష్టాలకి ముడుపు కడుతోనేవుంటాడు తగలకపోతుందా అని. కానీ యింతవరకు ఏమీ తగిలినట్టు ఆయకిలేదు. అలాంటివి రావాలిగాని వెధవఉద్యోగం ఉంటేయెంత ఊడితేయెంతని శంకరం. మూర్తిఅస్తమానూ చెబుతోనేవుంటాడు. 'ఇవన్నీబాష్'అని మూర్తి శంకరం చిన్నప్పటి నుంచీ స్నేహితులు. శంకరం మనస్తత్వం బాగా తెలుసు మూర్తికి, శంకరానికి డబ్బు సుఖంగా బ్రతకడంకోసం కావాలి. కానీ మార్గాలు ఇవా? ఏదో ఆ ఉన్నఉద్యోగమేనా నిలుపుకోవాలి పని చేసి. అసలామాటకొస్తే ఎవడికేనా డబ్బుసుఖంగా బతకడానికే కొందరిదగ్గిర డబ్బుండీ అందరికీ యిబ్బందికలిగే 'ఈ సమాజంలో ఈలాటరీలు. రాఫిల్సు గుఱ్ఱప్పందేలూ, న్యూయార్క్ కాటన్ మార్కెట్లుఅన్నీ పెట్టుబడిదారీ నాగరికతవిశేషాలని" మూర్తి అభిప్రాయం మూర్తిపింక్ సోషలిస్టు ఇలాటి విషయాలమీద శంకరానికి తరుచు ఉపన్యాసాలిచ్చేవాడు. కానీ శంకరానికి అంతా 'అదృష్టమయంగా' నే కనిపిస్తుంది. అలాటి భ్రమకూడా పెట్టుబడిదారీయుగంలోసంభవమే నంటాడుమూర్తి.

శంకరం వరండాలో నుంచుని సిగరెట్టు కాలుస్తున్నాడు. మూర్తికూడా బయటికి వచ్చాడు. 'క్యారేబాయి ఏమిటి ఇక్కడ నుంచున్నావు డబ్బుకోసమేనా ' వేళాకోళంచేస్తూ పలుకరించాడు.

'పోరా ! పోరా నీ కంతా వేళాకోళం పడి బావుంటే ఆదేవస్తుంది వెధవడబ్బు. ఓ లాటరీ తగలాలికాని మీ మొహాన్ని విసరికొట్టనూ." డబ్బు దర్జా, హోదా, నిర్లక్ష్యం ఆ భావపరంపర అలాపోతూనే వుంటుంది

'సర్లే, నిన్ను కదిపితే ప్రమాదం. అదృష్టం వరించినవాళ్ళ లిస్టు ఇస్తాను ఓ సిగరెట్టు యిలా పారెయ్యి"

శంకరం సిగరెట్టుతీసి యిచ్చాడు. దాన్నిపుచ్చుకున్నవాడు పుచ్చుకున్నట్టుండకుండా కిందికీపైకీ తిప్పడం మొదలెట్టాడు మూర్తి

'ఏం అలా చూస్తున్నావు ! ఇచ్చింది పుచ్చుకోక ఏమిటాపరీక్ష "

'అహ ! ఏమీలేదు నీ బ్రాండు మార్చేవేం అని ఆలోచిస్తున్నాను. డబ్బు రానట్టుందేం' సాగదీశాడు మూర్తి.

డబ్బులేకపోవడంవల్లకదా యిలా తలవంచాల్సి వస్తోంది. బ్రాండ్‌తగ్గించినమాట వాస్తవమే ఏం చేస్తాడు? బడ్జెట్ ఇంకా రాకుండానే ధరలు పెంచేస్తారు తనబడ్జెట్ అంతాతల్లకిందులై పోయింది. ఓ లక్షవుంటే హాయిగా ఉండవచ్చు.

'అదికాదురా గవరయ్య ! ఈ దేశంలో పరిపాలించేది తాతా, బిర్లాలు. వాళ్లు ఎలాచెబితే అలా వుంటాయి బడ్జెట్లు. అందుకే సిటోటీ, నాటోటిగాడు వచ్చి పన్నుమయ్యేది నీకుమల్లేనే ప్రజలుకూడా సిగరెట్టు బ్రాండుతగ్గించి మరోటి తగించీ తినీ తినకా ఎడ్జెస్టు చేసుకుంటూ ఉంటారు. అలా చేసుకోవడం సాధ్యంకానినాడు గవర్నమెంటు లేదు, పార్లమెంటూలేదు. ఫ్రెంచి విప్లవమే' విప్లవపురోభివృద్ధిని సూక్ష్మంగా నిర్వచించాడు మూర్తి.

"విప్లవంవస్తే డబ్బు బాగా వస్తుందేరా ?" శంకరం ఎన్నోసార్లు అడగడం.

'ఒరేయ్ దగ్గరదగ్గర ముప్ఫైఏళ్ళొచ్చాయి ఓ పిల్లతండ్రివి. ఇలా ఎనిబిడ్డలా మాట్లాడతావేంరా ? డబ్బుదేనికి వెధవడబ్బు డబ్బు మన అవసరాలు తీర్చడానికిమార్గం అవసరాలు తీరే రోజు వచ్చినప్పుడు డబ్బుకేం విలువ ? డబ్బు పనికి ఉప

యోగ పడ్డానికి మనం పూజించడానిక్కాదు."

'ఒరే అలా అంటావుకదా! తాతాకీ, బిర్లాకీ అవసరాలు తీరకనా అంత డబ్బు డబ్బుంటేనే హోదా, దర్జా, హాయి ఏవైనా' తన ఆశయాలు చెప్పాడు శంకరం.

'నీ తలకాయ నీకు సగం తెలుసు. సగం తెలియదు. అవన్నీ ఈ సమాజంలోనేరా ఉండేది. మనిషి శ్రమకి విలువ వచ్చినప్పుడు ఈ మెరుగులన్నీ పోతాయి. నీకు పాఠాలు చెప్పడం నావల్ల కాదుగాని రా కాఫీ తాగుదాం" కిందికి నడిచాడు మూర్తి శంకరం ఉత్తజేబులతో ఉన్నాడు, వెళ్ళడానికి సాహసించలేదు. మూర్తి బలవంతంగా ఈడ్చుకువెళ్లాడు

'నాదగ్గర మొహమాట మెందుకురా? ఇదే మిడిల్‌క్లాసు మొరాలిటీ అంటే తినకపోయినా ప్రిస్టేజీకోసం తిన్నామని కడుపు మాడ్చుకోడం, రా! రా!' అని తీసికెళ్ళాడు మూర్తి. కాంటీన్ దగ్గరే ఉంటారు స్టాఫ్ అంతా. అరగంట పనికి గంట కాఫీ తాగాలి. పని జరిగేది సున్నా అయినా కబుర్లకి రోజులు చాలవు.

"ఓహో మీరా ఏమిటి విశేషం?" ఎవర్నో పలకరిస్తూ పక్కకెళ్ళాడు మూర్తి మూర్తికి పరిచయాలెల్లా అవుతాయో విచిత్రం. వ్యాపారానికి పరిచయాలుండాలి. సరుకు తయారుచెయ్యడంకన్నా దాన్ని మార్కెట్ చెయ్యడమే, కష్టం. అనుకున్నాడు శంకరం అక్కడ్నే నుంచుని. పక్కనే కిళ్లీకొట్టు మహారద్దీగా ఉంది. వీడిది దశఅంటె ఏమమ్ముతున్నాడు కిళ్ళీలు, వక్కపొడి, సిగరెట్లు, సోడాలు అమ్మమ్మ! ఓర్ని ఏం చురుకు? ఏం స్పీడు వ్యాపారానికి చురుకుండాలి. ఒకటక బేరం తెమలాలి ఇదీ వ్యాపారమంటే ఎంతుంటుందో లాభం! బాగానే వుండొచ్చు. వీడి మొహం వీడి పెట్టుబడెంత ఉంటుందీ మహాఅయితే ఆరు వందలు చేస్తే సెంటరులో సోడా వ్యాపారం చెయ్యాలి. ఆలోచిస్తూ నుంచున్న శంకరానికీ మూర్తి రాక అంతరాయం కలిగించింది.

"సారీ బ్రదర్ జిడ్డుగాడు వదల్లేదు" నొచ్చుకుంటూ వచ్చాడు మూర్తి ఇద్దరూ లోపలికి నడిచారు మూర్తే మొదలెట్టాడు.

'ఓ మర్చిపోయాను వాణ్ణిగురించి నువ్వు తెలుసుకోవాలి' అన్నాడు.

"ఎవర్నిగురించి?' ఏదో ధ్యాసలో అడిగాడు శంకరం.

'ఏదో హోటల్ వ్యాపారంగురించి ఆలోచిస్తున్నట్లున్నావే నీ పరాకుకాలా, నేనిప్పుడు మాట్లాడి రావటంలేదూ అతనే వివరించాడు మూర్తి

'ఓహో అతనా?" ఉత్సుకత ప్రదర్శించాడు శంకరం. 'అతనిది మా మేనమామగారి ఊరు. ఒకప్పుడు కూటికి గుడ్డకి లోపంలేనివాడే. పాపం డబ్బు యావపట్టి కాటన్‌మార్కెట్‌లో ఉన్నదంతా కారారా వుద్చేశాడు వైద్యానికికూడా డబ్బులేక మందుచేడే పెళ్ళాం చచ్చిపోయింది పిల్లవెధవలు వారాలు చేసుకుని చదువుకుంటున్నారు. ఈ దౌర్భాగ్యుడు ఏమ్మా నమ్మా గుంటి రెండుమూడు పట్టుకెడతాడు. ఏమిటో పాపం! ఎంతమంది ఇలా

# ప్రగతి
## సచిత్రవారపత్రిక

## ప్రకటన రేట్లు

| | |
|---|---|
| కాజుయల్ కాలం సెం మీ. | రు. 4-50 |
| కాంట్రాక్టు ,, ,, | 3-50 |

[ఒక సంవత్సరానికి 250 సెం. మీ. మరియు ఆపైన]
కనీసం 5 సెం. మీ. x సింగిల్ కాలం

## రేపర్స్ : బ్యాక్ కవర్

| | | ఒకసారి వేయడానికి | |
|---|---|---|---|
| ఒక రంగులో | కాజుయల | ,, | రు. 375/- |
| | కాంట్రాక్టు | ,, | రు. 325/- |
| రెండు రంగులలో | కాజుయల | ,, | రు. 425/- |
| | కాంట్రాక్టు | ,, | రు. 375/- |
| మూడు రంగులలో | కాజుయల్ | ,, | రు. 475/- |
| | కాంట్రాక్టు | ,, | రు. 425/- |

## రెండవ మరియు మూడవ రేపర్ ఒక రంగు

| | | |
|---|---|---|
| కాజుయల్ | ఒకసారికి | రు. 350/- |
| కాంట్రాక్టు | ,, | రు. 300/- |

## లోపలి పేజీలు

| | | |
|---|---|---|
| కాజుయల | ఒకసారికి | రు. 300/ |
| కాంట్రాక్టు | ,, | రు. 240/- |

మీ వ్యాపారాభివృద్ధికి ప్రగతి సచిత్రవార పత్రికను ఉపయోగించుకొన గోరాము.

## చందా రేట్లు

| | పోస్టుద్వారా | ఏజెంటుద్వారా |
|---|---|---|
| 3 మాసాలకు | రు. 5-20 | రు. 4-50 |
| 6 మాసాలకు | రు. 10-40 | రు. 9-00 |
| సంవత్సరానికి | రు. 20-80 | రు. 18-00 |

## ప్రగతి సచిత్ర వారపత్రిక

విశాలాంధ్ర బిల్డింగ్స్

మాచవరం : : విజయవాడ-4.

తయారవుతున్నారో చెప్పవ్వు. ఇలాంటివాటిన్ని గవర్నమెంటు ఉపేక్షిస్తోంది" బాధగా చెప్పాడు మూర్తి.

శంకరానికి భయమేసింది కళ్ళు తెరిచి చూసిన ఈ పిచ్చిలోకంలో ఇలా తయారవుతే అయ్యో బోధోయ్ అనుకున్నాడు తన అనసూయ తన సరళవాళ్ళ తి... నిజంగా అతనికి ఒళ్ళు జలదరించింది వెంటనే అది నిజంకాదు అని తెలిసి నవ్వుకున్నాడు అయినా తనేం శంకర్ని అలా లక్షాధికారి అవటానికి తన పెళ్ళాం పిల్లల్ని చిన్నాభిన్నం చేసి వాళ్ళు కాదు వాడెవడో దురాశాపరుడి తనకి దురాశ ఏం ఉన్నాయి? తనది న్యాయమైన కోరికే. అసలు దేవుడనేవాడు ఉంటే తనకు లాటరీ తగలకపోయినా బ్రతకడానికి ఆధారం కూడా పోయి ఉండే .. మూర్తి లాంటి వాళ్ళు తనకంటే పెద్ద దెబ్బ తినేవాడే పోయి ఇంత వాడికంటే ఇంకో కడు ఇలా పోయి మనిషిమనిషికీ మారుతుంది. అయినా ఒకటి నిజం తను పోయినా బ్రతక డానికే... అదృష్టం మళ్ళీ పోయి ..

'అదిరా అర్థాయి వీటి కథ మూర్తికి తెలిసి శంకరం ఇంత సేపూ ఏదో ధ్యాసలో వున్నాడని.

ఊఁ 'అని మాత్రం పూరించుకున్నాడు శంకరం

కాఫీ తెమ్మని ఆర్డరిచ్చాడు మూర్తి కాఫీ తాగుతున్నంతసేపూ శంకరం ఏమీ మాట్లాడలేదు

అసలీ దోషం ఈ 'సెటప్ లోనే ఉంటుందిరా. డబ్బుకి ఎప్పుడైతే మానవుల్ని లాగి చేశక్తి అబ్బుతుందో అప్పుడే మనిషివిలువలు పోతాయి డబ్బు వచ్చే మార్గాలు ప్రతివాడూ వెదుకుతాడు. పనిచేసే వాడికి చాలినంత దొరక్కపోతే అదృష్టంమీద పడతాడు. లాటరీలు డర్బీలు ఈ వీక్ నెస్ ని ఎక్స్ ప్లాయిట్ చెయ్యటానికే. గవర్నమెంటే ప్రైజ్ బాండ్లు వల్లకాటూ తగలేసి మోసం చేస్తుంటే మన సర్క్యులేషన్ స్కీమ్ లో తప్పేముంది' మూర్తి ఎప్పుడో రాసుకున్నా ఉపన్యాసాల ధోరణికి పోడు. శంకరం దృష్టిలో ఏమన్నా మార్పు వస్తుందేమో నని అనుకొని వుంటాడు

తాపీగా కాఫీతాగి మళ్ళీ ఆఫీసు వెళ్ళాడు. ఆఫీసుకో ఏ డెల్లాపోయినా శంకరానికి పట్టదు అతనికి ఆఫీసు ఎన్నాళ్ళు రాసినా లెక్కలు రాయటమున్నాయి 'అంత నిర్లక్ష్యం ఎందుకు ఎంచేయాలి? ఆ విలువ చేసేవాడు మేనేజరు. మెప్పు వచ్చే లెండి దిలకి మహా ఇంతకంటే ఏం పొడిచెయ్యాలేం అను కునేవాడు శంకరం పైకంటే ఏం జరిగేదో. అంత అశ్రద్ధగానూ ఉండిపోయిపెట్టాడు శంకరం.

మన ఆఫీసులో రిట్రెంచ్ మెంట్ రావచ్చు నోయ్' అన్నాడు రాజు ఎవరికో ఇన్ ఫర్ మేషన్ ఇస్తున్నట్లు రాజు ఆఫీసు ఎరుకున్న సర్కిలలూ ఇంక్రిమెంట్లూ బోనస్ లూ, కొత్త ఉద్యోగాలూ రిట్రెంచ్ మెంట్ లు వగైరా వగైరా లన్నీ అతనికే కావాలి తన ఉద్యోగమే అయితే అంత పట్టించుకునే వాళ్ళు కారేమో అందరి గొడవలూ అతనికే కావాలి సీనియర్ ఎంతో మరి శాస్త్రిని అడిగాడు. అప్పుడే ఎవళ్ళకి రిట్రెంచ్ మెంట్ వస్తుందో రాదో లెక్కగట్టడానికి.

మానేశ్ళు. మొన్న సెకండ్ కి కంప్లీట్ అయ్యాయి 'శాస్త్రికి ఫైర్ అయితే చెప్పేవాళ్ళు కావాలి.

జూనియర్ మోస్టాండ్ పోతారేమో నికేం ఎందుకు రే' సర్దుబాటు అన్నాడు రాజు. అక్కడికి శాస్త్రి ఉద్యోగానికి తను బాధ్యుణ్ణి అన్నట్లు తనే ఆ సర్వీసు చేసేటట్లు అనుకున్నట్టున్నాడు. తన ఉద్యోగం పరిశీలిస్తే అందరిలో శాస్త్రి ఇదంతా శంకరం వింటూనే వున్నాడు. ఉద్యోగం పోతే ఏం చెయ్యాలో పోరాయా చిరిగిపోవటమే. ఇలాంటి వాళ్ళు డబ్బెట్టే వాళ్ళ వారికి యాభైకి పన్నెండు కుంటారు తిరిగి తిరిగి వీళ్ళు ఎట్టాటారు. రిస్కు తగిలి రిస్కు ఉండేదే లైఫ్ లో ప్రాస్పర్ అయితే ఎప్పుడూ మనవాళ్ళు ఇంచెయ్యనేము' తనలో తను ఏదో చేసుకుంటూ అనుకుంటున్నాడు శంకరం

శంకరం ఇంటికి వెళ్ళేసరికి చీకటిపడింది. పిల్లకి జ్వరం వచ్చిందని ఒళ్ళు తెలియకుండా పడుకుని చెప్పింది అనసూయ. బెంగగా పిల్ల వెయ్యటం చూసాడు శంకరం ఒళ్ళు పెంపట్లో రోగం పెరుగుతున్నట్టుంది. శంకరానికి కడుపులో దేవినట్టైంది పిల్లదాన్ని అనవసరంగా కొట్టాను ప్రొద్దున్న. పాపం పసిపిల్ల ఎలాఉడిపోయిందో

"ముందు ముందు రాబోయే కాలం శబంకంటే వేగంగా పరుగెత్తుతాయి" అన్నాడొక ఆశావాది.

"ఎప్పుడో యేం. ఇప్పటికే చాలా పాపు సాగు చెయ్యటం ఆలస్యం హాస్పిటల్కి ఎదుర్కొని చేస్తున్నాయి"

చూసు కళ్ళల్లో నీళ్లు తిరుగవగా అన్నాడు శంకరం. మరుసటి రాద్ధాంతం చేస్తాయి. చిన్నపిల్లలకి ఎంత నేపట్లో వస్తాయి ఎంతసేపట్లో పోతాయి" అన మాయకి పిల్లపరిస్థితి బాధగానేవున్నా శంకరమంత బెంబేలుమనిషి గాదు

ఏమీ మందెయ్యలేదుకదూ' ఏంచెయ్యాలన్నట్లు ఆలోచిస్తూ అన్నాడు శంకరం. అతనిదగ్గర డబ్బులేదు. సిన్నకూడా ఇదివరాపాయమయింది తగలక పోయిందా అని ప్రాకెట్ కట్టాడు

పాపం ఏమిటండీ ఏంమాటలేక అన్నాడలా వదిలెయ్యండమే అని బాధపడ్డాడు 'జపుడుండేమో దిష్టి తీశాను నారాయణ గారికి విభూది తెచ్చాను లెండి' అక్కడికి మందుఅవసరం తీరినట్లు అంది అనసూయ

'సంతోషించాలే దిష్టి మంత్రిస్తే జబ్బులు పోయేటట్లయితే మందులూ అక్కర్లేదు డబ్బూ అక్కర్లేదు' అని ఓపదిరు పాయలకోసం మూర్తి దగ్గరికి బయల్దేరాడు శంకరం. మూర్తికూడా తన దగ్గర లేకపోతే వేరేచోటనుంచి తెప్పించాడు ఒరే ఏమనుకోవని చెబుతున్నా. నిన్న అందరూ పోయిన ప్రాజెక్ట్ కి తయ్యకపోతే ఇప్పటికీఅవస్థ ఉండేది కాదురా మూర్తికి ఇలానీతిబోధించడం మరీ కుర్ర

తరహాగా కనిపించినా ఉండలేక అన్నాడు. పిల్లకి మందువేసి లేచాడు శంకరం. అతనికి అన్నం ఏమంత సయించలేదు ఓపక్క పిల్లకిబాగోలేదని ఇంకోపక్క ఏలాటరీ. ప్రాకెట్ తగల్లేదని 'వెధవది తనకే అదృష్టంలేదు' తన్ని తాను తిట్టుకున్నాడు.

మీ ఆఫీసులో ఉద్యోగాలు తీసేస్తున్నారటగా' అన్నంవడ్డిస్తూ అంది అనసూయ

ఎవరు చెప్పారు?"శంకరానికి ఆశ్చర్యం ఈ ఆడాళ్ళ నాల్గు గోడలు దాటిపోరు కాని అన్ని విషయాలు తెలుస్తాయి ఎలా తెలుస్తాయో?

ఎవరు చెప్పితేనేం నిజమేనా?' సోత్సుకత మాత్రం చచ్చినా చెప్పరు.

ఏమో, ఎవరికితెలుసు వెధవుద్యోగాలు వుంటే ఎంత ఊడితే ఎంత ఊడితేనేమీయ కిళ్ళీ కొట్టు పెట్టుకోవచ్చు' అక్కడికి దానిసత్యం వదిలి స్వతంత్రం ప్రదర్శిస్తున్నాడు శంకరం

"ఏరే అసలిదా కూడా తీరితేనే కాని తెలుసు." అనసూయకి కోపమూ ఏడుపూ కూడా వచ్చాయి.

శంకరం ఏదో బుజ్జగించి భోజనం ముగించాడు. పిల్లకి మర్నాడు ఏలువుగానే వుంది శంకరానికి తనకేసారి లాటరీ తగుల్తుందనే ఆశ కలిగింది

'మీ లాటరీ దేవుడెరుగు. ఈ ఉన్నది కూడా పోయేటట్టుంది అంది అనసూయ

శంకరానికి కొంచెం చిరాకు కలిగింది. ప్రతివాడు తనకి చెప్పేదే. తనేం హాయిగా బ్రతకాలని కోరుకోవటంలేదు ఆమాటకొస్తే బాగా బ్రతకడానికే ఈ ప్లానులన్నీ. ఈ జనమంతా 'ఉన్న దాంతోసర్దుకో, ఉన్నదాంతోసర్దుకో" అనిఏడుస్తారు. మనిషికి ఉత్సాహం ఉండాలి. లేకపోతే అభివృద్ధి ఏముంటుంది? ఎంతసేపు ఈ భావాల్లోతప్ప పైకిపోలేంఖర్మ. అయినా ఇంతమంది నాకు ఎడి పొడవడందేనికి? ఎదో అక్కడా ఇంత పనిచేస్తే ఆ డబ్బులొచ్చుంటాయి నష్టమేముంది?

శంకరం ఒళ్ళువంచి కూచోవాలేగాని పనిలో ఏమీ తక్కువకాదు ఆవేళ గంటలో పాతఫైళ్ళన్నీ తెమిల్చేశాడు.

ఈ కాస్తపనికి బ్రహ్మాండం బద్దలుకొడతారు తను తలుచుకుంటే ఇలాంటి ఫైళ్ళన్నీ నిమిషాల మీద లాగేస్తాడు అప్పుడు మేనేజరేతన్ని కళ్ళకద్దు కుంటాడు అప్పటివేళ ఎనికి మేనేజరు మెచ్చుకుని పోతాడు శభాష్ అంటాడు. హెడ్డాఫీసుకిరాసి ఇంక్రిమెంట్ ప్రమోషన్ కూడా గ్రాంటుచేయిస్తాడు.

సార్ అయ్యగారు పిలుస్తున్నారు 'ఆలోచనల్లోవున్న శంకరాన్ని ప్యూన్ లేపాడు.

ఆఁ పిలుస్తున్నారా?' పరాగానేలేచి మేనేజరు రూముకివెళ్ళాడు శంకరం.

సారీ మిస్టర్ శంకరం కంపెనీ కీ ఆర్డర్ చేస్తున్నారు టెంపరరీస్టాఫ్ నిర్రెంచి చేస్తున్నారు. అయామ్ వెరీవెరీసారీ ఫర్ యూ'

మానేజరు నిజంగానే సానుభూతి చూపించాడేమో తెలియదు

కలలు నిజమయితే కలిగేలాంటి అనుభూతి కలిగింది శంకరానికి. ★